18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 1 ఏప్రిల్ 2025 | పేజీలు 8

## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ పంపిణీకి సర్వం సిద్ధం

**ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్, 2025 ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్ద పంపిణీ**

**జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఏప్రిల్ 1 వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీఓలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షిం చాలని ఆదేశిస్తూ, జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,841 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు సుమారు రూ.111.82కోట్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. కలెక్టర్ అధికారులకు సూచిస్తూ ఏప్రిల్1న మంగళవారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని ఈనెల మార్చి29 శనివారం నాడే సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీలో ఉంచుకొన్న మేరకు, ఏప్రిల్ 1న సిబ్బంది అందరూ ఉదయం 6.30 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయుట కొరకు వారి పంపిణి ప్రదేశాలకి చేరుకొని ఉదయం 6.45 గంలకు యాప్ ఓపెన్ అయ్యాక

మిగతా 2లో

## పేదల ఇళ్లపై...
### లోబావి ఎస్టీ కాలనీలో దర్జాగా ఆక్రమణలు
# భూ రాబందులు



**మరో రాజీవ్ నగర్‌లా మారిన కాలనీ**

**పైసా ఇచ్చి కొట్టేసి దర్జాగా భారీ భవంతులు**

**చర్యలు తీసుకోవాలంటున్న బాధితులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం భరద్వాజ ఎస్టి కాలనీ వారంతా అతి పేద కుటుంబాలకు చెందిన గిరిజనులు.. ఏ పూటకాపూట కూలీ నాలీ చేసి జీవితాలను నెట్టుకొచ్చేవారు.. ఓ పూట కూలికి పోకపోతే ఆ పూట ఆకలితో పస్తులు పడుకునే అతి దీనమైన స్థితి వారిది. ఉన్న కుటుంబాల్లో సైతం ఎక్కువ మంది చేపలు వేటకు వెళ్లి వాటిని విక్రయించి కడుపు నింపుకునే వారే. మిగిలిన వారంతా సమీప ప్రాంతాల్లో ఇళ్లలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ వారిచ్చే జీతాలతో బతికేవారు. వీరి దీన స్థితి గుర్తించి ఎన్నో ఏళ్ల క్రితం టీడీపీ ప్రభుత్వ హయాంలో వారికి కాలనీని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వం హౌసింగ్‌లో ఇళ్లను సైతం నిర్మించి ఇచ్చింది. శ్రీకాళహస్తి పట్టణం రోజు రోజుకు విస్తరించడంతో అక్రమార్కులు కన్ను వీరిపై పడింది. గత ప్రభుత్వంలో కొందరు నాయకులతో పాటు ఓ బ్యాంకులో పనిచేసే ఓ ఉద్యోగి కుమారుడు రాబందుల్లా ఇక్కడ ఎస్టీలు ఇళ్లపై పడి వీరిని పీక్కుతిన్నారు. వారి వద్ద బలవంతంగా ఇళ్లను లాగేసుకున్నారనే విమర్శలు సైతం ఉన్నాయి. గిరిజనులు ఆర్థిక అవసరాలను ఆసరాగా చూసుకుని అధిక వడ్డీలతో డబ్బులు ఇచ్చి, వారు చెల్లించకపోతే ఆ ఇళ్లను స్వాధీనం చేసుకుని అక్కడ వీరు పాగా వేయడం జరిగింది.. ప్రస్తుతం జరుగుతోంది. నిబంధనల ప్రకారం గిరిజనులు ఇళ్లను విక్రయించేందుకు ఎవరికి అధికారం లేదు. కానీ వైకాపా నాయకులు బరితెగించి అవేమీ పట్టించుకోకుండా దర్జాగా ఇళ్లను స్వాధీనం చేసుకుని పెద్ద పెద్ద భవంతులు సైతం నిర్మించేస్తున్నారు. వందలాది మంది గిరిజనులు ఇళ్లను వైకాపా నాయకులు హస్త గతం చేసుకున్నారంటే ఇక్కడ పరిస్థితి ఏ విధంగా తయారైందో అర్థం చేసుకోవచ్చు. శ్రీకాళహస్తి పట్టణం లోబావి వెళ్లే మార్గంలో గిరిజనులు కాలనీ ఉంది. అప్పట్లో గుడారాల్లో చిన్నపాటి గుడిసెల్లో ఉంటున్న వారి దీన పరిస్థితి గుర్తించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వారికి ఓ కాలనీ ఏర్పాటు చేశారు. ఇక్కడ కైలాసగిరులన్ని దేవస్థానంనకు


బ్యాంకు ఉద్యోగి కబ్జా చేసిన స్థలం

మిగతా 8లో

### కలెక్టర్ గారూ.. స్పందించండి
## చెరువులు, గుంటలు వదలని గత వైసీపీ ప్రభుత్వ దళారులు

**పక్కా రియల్ ఎస్టేట్ వ్యాపారం**

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తొట్టంబేడు రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెంబర్ 89/1లో 1.24 సెంట్లు గుంట పోరంబోకు భూమిని గత వైయస్సార్ పార్టీలో చోటా రాజకీయ నాయకులు. దళారులు చెరువులు, గుంటలు వదలకుండా రాత్రికి రాత్రి పూడ్చి వేసి అనాధికారికంగా ప్లాట్లు వేసి విక్రయించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్ల రూపాయలు దండుకున్నారు. ఈ భూమి ఆ ప్రాంతంలో రేట్ల ప్రకారం సుమారు 3 కోట్ల రూపాయలు విలువ ఉన్నది. ప్రస్తుతం ఈ భూమిని గుంట కనబడకుండా పక్కా ప్లాట్లు వేసి విక్రయాలు జరిపారు. గత ప్రభుత్వం ఏలుబడిలో అప్పటి తాసిల్దార్ పరమేశ్వర స్వామి అండ దండలతో గత వైసిపి పాలకులు అనాధీనం. పోరంబోకు, గ్రామ కంఠం, చెరువులు. గుంటలు లాంటి ఖాళీ భూమి కనబడితే, ఖాతాలు మార్చడం రాత్రికి రాత్రుల లో జరిగిపోయింది. తొట్టంబేడు రెవెన్యూ సర్వే నెంబర్ 89/1లో 1.24 సెంట్లు గుంట పోరంబోకు భూమి కలదు. ఈ భూమీ గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ గుంటను చదును చేసి, 30 ప్లాట్లు వేయడం జరిగింది, ఒక ప్లాటు 25 అంకణములు



మిగతా 2లో

## మేమంతా ఇంతే..
### జిల్లా స్థాయిలో ఎవరు మమ్మల్ని అడ్డుకోలేరు
# మేము మారం..

**వైద్య ఆరోగ్యశాఖలో ఓ మహిళ గ్రూపు లీడర్ ధీమా**

**ప్రతి ఫైలుకు ఓ రేటు ఫిక్స్ చేసి వసూళ్లు**

**ఆ మహిళా లీడర్ అంటే అందరికీ హడల్**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా వైద్యారోగ్య శాఖలో అవినీతి నీలిమేఘాలు రోజురోజుకు అల్లుకుంటూ పోతున్నాయి. ఈ కార్యాలయంలో నిత్యం ఏదో ఒక విభాగంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో సమూల మార్పులు చేర్పులు చేస్తున్న ఇదే శాఖలో కొన్ని సంవత్సరాలుగా వివిధ విభాగాలలో తిష్ట వేసుకొని కూర్చున్న కొంతమంది అవినీతి సిబ్బంది కారణంగా ఆరోగ్యశాఖ ప్రధాన అధికారి కూడా వారిని

మిగతా 8లో



## ఘనంగా రంజాన్ వేడుకలు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల మండలంలో రంజాన్ పండుగను ముస్లీం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలు వుండి నెలవంక దర్శనంతో పండుగ చేసుకోవడం జరిగిందన్నారు. ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి ఈద్గా వద్దకు ర్యాలీగా తరలి వచ్చారు. అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత గురువులు ప్రత్యేక హిత బోధ చేశారు. ముస్లీంలు మంచి మార్గంలో నడవాలని అన్నారు. మద్యం, జూదం అలవాట్లకు దూరంగా ఉండాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు భూములు, ఈద్గా భూములు, దర్గా భూములకు సవరణ చట్టాలు తీసుకొని వచ్చి ముస్లీంల హక్కులను కాలరాస్తోందని అన్నారు. ప్రభుత్వాల మనసు మార్చుకొని వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును రద్దు చేయాలని దువా చేశారు. ధాన ధర్మాలకు ప్రతీకగా పవిత్ర రంజాన్ మాసం నిలిచిందని అన్నారు. ధనికులు ఫిత్రా రూపంలో పేదలకు దానం చేయాలని అన్నారు. ఇస్లాంల మత విశ్వాసం ప్రకారం పవిత్రమైన రంజాన్ మాసంలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని నమ్మకం. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఒకరికొకరు ఆలింగనాలు చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నమాజు అనంతరం ముస్లీం పెద్దల సమాధుల వద్దకు వెళ్లి ప్రార్ధనలు చేశారు. ముస్లీంలు పవిత్ర రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో రంజాన్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంతోపాటు గ్రామాలలో సైతం ముస్లిం సోదరులు ప్రత్యేక దువ్వ నిర్వహించి, రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన రంజాన్ వేడుకలలో ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబులు హాజరై రంజాన్ విశిష్టతను వివరిస్తూ, ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, బెండనకుప్పం బాబు, రాజారామ్, మంజునాథ్, పట్టణ టిడిపి అధ్యక్షులు రాజకుమార్, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, షాదీ మహల్ మాజీ అధ్యక్షులు అన్సర్ భాష, నాయకులు కదిరప్ప, ప్రమోద్, బాలాజీ పాల్గొన్నారు.



## గరుడ వాహన సేవలో ఆకట్టుకున్న కళా బృందాల ప్రదర్శన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 5వ రోజైన సోమవారం రాత్రి గరుడ వాహనసేవలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాబృందాలు అద్భుత ప్రదర్శనలిచ్చారు. టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 8 కళాబృందాలు, 95 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత నృత్య ప్రదర్శనలతో భక్తులను పరవసింప చేశారు. బెంగళూరుకు శ్రీనివాస కోలాట బృందంకు చెందిన 25 మంది యువతుల కోలాటం, విశాఖపట్నంకు చెందిన భవదేయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుగుణ కుమారి బృందంలోని 25 మంది యువతులు దింసా నృత్యం భక్తులను పరవశింపజేసింది. చంద్రగిరి పద్మావతి చెక్క భజనబృందంలోని 15మంది మహిళల చెక్క భజనలు, తిరుపతికి చెందిన గౌరీ శంకర కోలాటభజన కళాకారుల దేవతామూర్తుల వేషధారణలతో భక్తులను ఆకట్టుకున్నాయి. కడపకు బాబు బృందంలోని 10మంది కళాకారులు డ్రమ్స్ లయబద్ధంగా వాయిస్తూ భక్తులను విశేషంగా ఆకర్షించారు.











## ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ పంపిణీకి సర్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

పింఛను దారులకు పింఛన్లు పంపిణి చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 1 వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ పింఛనుదారు ఇంటినుండి ఖచ్చితంగా 300 మీటర్ల పరిది దాటితే పని చేయదని, పింఛనుదారుల ఇంటివద్దనే పింఛను ఇవ్వాలని, ఏ కారణం చేతనైనా ఇంటివద్ద ఇవ్వడం కుదరకపోతే తగిన కారణాలను యాప్ నందు నమోదు చేయవలయునని తెలియచేసారు. పింఛను దారులకు ముందుగా నమస్కారం పెట్టి గౌరవంగా పింఛను పంపిణీ చేయవలయునని ఆదేశించడమైనది. ఏ కారణం చేతనైనా పింఛను తీసుకోని లబ్ధిదారులకు 02.04.2025 తేదీ వరకు ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏప్రిల్ నెలకు సంబంధించిన 2,61,841 మంది ఫించన్ దారులకు సుమారు 111.82 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, మంగళవారం అదే రోజు 100 శాతం ఫించన్ల పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్లు పింఛను పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ నెల 1వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి పంపిణీ ప్రదేశానికి ఉదయం 6.30 గంటల లోగా చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని, ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పింఛన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలని అన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలని అన్నారు.

### కలెక్టర్ గారూ.. స్పందించండి

## చెరువులు, గుంటలు వదలని గత వైసీపీ ప్రభుత్వ దళారులు

(మొదటిపేజీ తరువాయి)

ఒక అంకణం ఖరీదు ఒక లక్ష 25 వేల రూపాయలు అంటే 1,25,000 అంటే ఒక ప్లాట్ ఖరీదు 31,25,000. 30 ప్లాట్ల ఖరీదు 9.37.50.000 ఇందులో ఎవరు ఎవరి వాటా ఎంత అనేది చెప్పకనే చెప్పు కోవచ్చు. గత వైసిపి ప్రభుత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యేకి ఆర్థిక లావాదేవీలు చూసే వ్యక్తి. టు వీలర్ వాహనాలు యజమాని గత ప్రభుత్వంలో రాత్రులలో చీకటి వ్యాపారం చేసి. రికార్డులు తారుమారు చేసి. దొంగ రికార్డులు సృష్టించి గుంట పోరంబోకు భూమిని సెటిల్మెంట్ భూమిగా మార్చడం జరిగింది. అడిగిన వాడికి లంచాలు ఇవ్వడం జరిగింది. ఇతను డబ్బు మత్తుతో అధికార పార్టీ అండదండలతో. విచ్చలవిడిగా తప్పుడు పనులకు. బోగస్ పనులకు పాల్పడి. ప్రభుత్వ భూములతో వ్యాపారం చేసి కోట్ల రూపాయలు దండుకోవడం జరిగింది. తొట్టంబేడు



సర్వే నెం : 89/1బి
పూర్తి విస్తీర్ణం : 1.24
సాగుకు పనికి రాని విస్తీర్ణం : 1.24
సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం : 0.0
భూమి స్వభావం : ప్రభుత్వభూమి
భూమి వివరణ : unknown
శిస్తు (రూ.) : 0.0
ఆయకట్టు విస్తీర్ణం : 0.0
జల ధారము : --
ఖాతా నెంబరు : 20000521
అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) : 1.24
పట్టాదారు పేరు : గుంట
(తండ్రి/భర్త పేరు) : (గుంట)
అనుభవదారుని పేరు : గుంట
(తండ్రి/భర్త పేరు) : (---)
అనుభవ స్వభావం : unknown
రిమార్కులు :




మండలంలో ఇతను వివిధ గ్రామాలలో ప్రభుత్వ భూములు రికార్డులు మార్చి భూములు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఇతనుపై సమగ్ర విచారణ జరిపి సట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ భూమిపై తొట్టంబేడు తాహసిల్దార్ ని వివరణ అడగగా కొద్ది రోజుల క్రితం ఈ భూమిలో ఎవరు ప్రవేశించకూడదని ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏ భూమీలో ఇటువంటి కట్టడాలు నిర్మాణాలు చేయ కూడదని బోర్డులు పెట్టడం జరిగిందని, అన్నారు. గుంట పోరంబోకు భూమీలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన. అక్రమ కట్టడాలు నిర్మించిన. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బెండనకుప్పం ప్రీమియర్ లీగ్ క్రికెట్

**శాంతిపురం, మేజర్ న్యూస్:** ఉగాది పండుగ సందర్భంగా బెండనకుప్పం గ్రామంలో రెండు రోజులుగా నిర్వహించినటువంటి (బిపిఎల్) బెండనకుప్పం ప్రీమియర్ లీగ్ నందు సోమవారం జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్లో బెండనకుప్పం టైటాన్స్ టీం కెప్టెన్ అనిల్ కుమార్ సారథ్యంలో వైస్ కెప్టెన్ అజయ్ కుమార్, ఆటగాళ్లు కార్తీక్, ఉదయ్, తేజు, సాజన్, శివ ప్రసాద్, శ్రీహరి, కేతన్ విగ్నేష్, అఖిల్, లప్లీ బాబు తమ ప్రత్యర్థి టీం, బెండన కుప్పం బుల్స్ జట్టుపై ఘన విజయం సాధించి ట్రోఫీని అందుకున్నారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లుగా బెండనకుప్పం గ్రామానికి చెందినటువంటి యువకులు అజయ్ కుమార్, సురేష్ అను ఇద్దరు యువకులు బాధ్యత తీసుకుని ముందుండి టోర్నమెంటును ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉగాది పండుగ ఉత్సాహం అంతా నింపి చక్కగా నడిపించారు. ఈ ట్రోఫీని రాళ్ళబూదుగూరు పోలీస్ స్టేషన్ సబ్





ఇన్స్పెక్టర్ ఐ నరేష్ చేతులమీదుగా టీం ఓనర్ బాబు చంద్ర నాయుడు అందుకొని టీం కెప్టెన్, టీమ్ మెంబర్స్‌కు అందించాడు. కేవలం బెండన కుప్పంలో ఉన్న యువకులందరూ కలిసి నాలుగు జట్లుగా ఏర్పడి ఈ బిపిఎల్ టోర్నమెంట్లో పాల్గొనడం బెండనకుప్పం గ్రామానికి ఉన్నటువంటి ఐక్యతను సూచిస్తుంది చుట్టుపక్కల గ్రామాల నుండి విశేషంగా ప్రజలు ఈ టోర్నమెంట్ వీక్షించడానికి రెండు రోజులుగా వచ్చి ఆటగాళ్ళను ఉత్సాహపరిచి అభినందించారు. టోర్నమెంట్లో విశేష ప్రతిభ కనబరిచిన కార్తీక్ రాళ్ళబూదుగూరు ఎస్ఐ చేతుల మీదుగా మ్యాన్ అఫ్ ది సిరీస్ అందుకోవడం జరిగినది. ఈ బిపిఎల్ సీజన్ 1 టోర్నమెంట్ విజేతగా బెండనకుప్పం టైటాన్స్ టీం విజయం కెప్టెన్ అనిల్ కుమార్ సారథ్యంలో విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ పురుషోత్తం అశ్వత్ నారాయణ బివి సుధాకర్ బిఆర్ లోకేష్ కెవి రమణ బాబు రామకృష్ణ ఎన్ సుధాకర్ నరేష్ రమేష్ చలపతి కిషోర్ రాజు బెండన కుప్పం యూత్ పాల్గొన్నారు.

## గంగమ్మ సేవలో హైకోర్టు జడ్జి రోజాక్షి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయ కొండ గంగమ్మను కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రోజాక్షి దర్శించుకున్నారు. ఉప కమిషనర్ ఈఓ ఏకాంబరం న్యాయమూర్తి కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి అమ్మవారి దివ్య దర్శనం భావించారు అనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలు మెమొంటోను అందించి సత్కరించారు ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** తల్లిదండ్రులపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన కొడుకు కోడలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోటకు చెందిన వృద్ధ దంపతులు చిన్న రెడ్డప్ప 85 రాజమ్మ 78లపై వారి కుమారుడు మనోహర్ రెడ్డి, కోడలు సరస్వతి దాడి చేసి గాయపరిచారు. తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



## ఘనంగా సోలా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట గంగమ్మ ఆలయ వంశపారిపర్యులు సోలా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన సన్నిహితులు, స్నేహితులు మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం రేణిగుంట గంగమ్మ ఆలయ సమీపంలో ఆయన సన్నిహితులు కేక్ కట్ చేసి సాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆలయ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ, టిడిపి నాయకులు దేవుళ్ళ రమణ, సంపత్, సీనియర్ జర్నలిస్టులు రాజశేఖర్, వినోద్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## సంతనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోట, మేజర్‌న్యూస్:** మండలం జరుగుమల్లి గ్రామం కొక్కుపాడు రోడ్డులో వున్న ఉమా సమేత సంతనేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. ప్రతి సోమవారం సంతానేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా దాతలు సహాయంతో భక్తులకు అన్న దానం చేశారు.

## అప్పుల బాధతో కాంట్రాక్టర్ ఆత్మహత్య యత్నం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చింతమండి క్రాస్ వద్ద మునుస్వామి రాజు మామిడి తోటలో అనుమాన రీతిలో ఆత్మహత్య యత్నంగా దాసరి గణేష్ దాసరి గణేష్ కార్వేటినగరం మండలం సిడి కండిగ గ్రామ నివాసి. గణేష్ భవన నిర్మాణాల కాంట్రాక్టర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు, కార్వేటినగరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి సిమ్స్‌కి తరలించారు సంఘటన స్థలానికి చేరుకున్న కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఎస్సై రాజకుమార్ పోలీసు బృందం. పోలీసుల దర్యాప్తులో సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా ఆర్ఎంఓ డాక్టర్ శారద పదవి విరమణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ శారదమ్మ పదవి విరమణ కార్యక్రమానికి హాజరై ఆమె సేవలను కొనియాడిన పలమనేరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్.అమరనాథ రెడ్డి. ఈ భవిష్యత్ జీవితం బాగుండాలని ఈ ప్రాంత ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, మంజులలతో పాటు టీడీపీ నాయకులు బ్రహ్మయ్య, గిరి, కోటి, శ్రీధర్, సుబ్రహ్మణ్యం గౌడు, బిఆర్సి కుమార్, ఖాజా,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఉద్యోగులు సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఆర్టీసీ ఉద్యోగుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కొనియాడారు. సోమవారం పుత్తూరు జిడిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జే.పెరుమాళ్ రిటైర్మెంట్ ఫంక్షన్‌లో ఎమ్మెల్యే ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎప్పటికప్పుడు చేరాల్సిన గమ్యానికి సురక్షితంగా చెరవేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు పాత్ర కీలకం అన్నారు. ఆర్టీసీ కండక్టర్‌గా ఉద్యోగంలో చేరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ స్థాయికి ఎదిగి నేడు పుత్తూరు ఆర్టీసీ డిపో లోనే పదవీ విరమణ పొందుతున్న పెరుమాళ్ సేవలు అభినందనీయమన్నారు. పెరుమాళ్ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు. అనంతరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జే.పెరుమాళ్ దంపతులకు శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పింఛన్లు పంపిణీ చేయనున్న ప్రభుత్వ విప్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని సురేంద్రనగరం పంచాయతీలో పింఛన్లు పంపిణీ చేయనున్న గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ డాక్టర్ వి.ఎం థామస్ పంపించేనున్నట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 8గంటలకు కార్వేటినగరం మండలం సురేంద్రనగరం ఆదిఆంధ్రవాడలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. 9గంటలకు కార్వేటినగరం మండలం సురేంద్రనగరం హరిజనవాడలో ఎన్ఆర్ఈ జీఎస్ పథకం క్రింద ప్రభుత్వం చేపడుతున్న పశువుల నీటి తొట్టెల నూతన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్డీఏ కూటమి నాయకులందరూ తప్పక పాల్గొనాలని కోరడమైనది.



## తాగునీటి సమస్యకు పరిష్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని సంతబైలు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎంపీపీ నిధులతో తాగునీటి బోరును ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ రాజేశ్వరి పెద్దిరెడ్డిలు తెలిపారు. ఎంతో కాలంగా గ్రామంలో తాగునీటి సమస్య ఉండేదని, దీని పరిష్కారానికి ఎంపీపీ నిధులను వీక్షించి బోరును వేయడంతో నీరు సమృద్ధిగా పడిందని సర్పంచ్ తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బట్టే రమణ సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## తిరుపతి గంగమ్మ సేవకుడిగా బీఎంకె రవిచంద్రబాబు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణంలో వెలిసిన ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవాలయ కమిటీ ఛైర్మన్‌గా బి.ఎం.కె.రవిచంద్రబాబును నియమిస్తున్నట్టు సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతోంది. సమాచారం అందుకున్న పలువురు టిడిపి నాయకులు రవిచంద్రబాబును కలిసి, ఘనంగా సన్మానించి, అభినందన లు తెలుపుతున్నారు. టిడిపిలో కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందని, పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరిని గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తామని పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారని తెలుగు తమ్ముళ్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గత ఐదు సంవత్సరాల కాలంలో టిడిపి బలోపేతానికి రవిచంద్రబాబు చేసిన కృషిని గుర్తు చేసుకు న్నారు. అయితే ఆలయ కమిటీ సభ్యులుగా మొత్తం 11 మంది పేర్లు దాదాపు ఖరారు అయిందని, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ కావాల్సి ఉందని పలువురు టిడిపి నాయకులు తెలిపారు.



## రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి గురునాథంకు సన్మానం

**ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్**

**సత్యవేడు, వరదయ్యా పాలెం మండలాల నుంచి హాజరైన ప్రముఖులు**

**బుచ్చినాయుడు కండ్రిగ, మేజర్‌న్యూస్:** మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఉగ్గుమూడి గురునాథంకు ఆ పార్టీ మండల అధ్యక్షులు కొణతనేని మణినాయుడు సన్మానసభా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్యవేడు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త నూకతోటి రాజేష్ హాజరయ్యి,నూతనంగా ఎన్నికైన ఉగ్గుమూడి గురునాథంను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితో పాటు బీరేంద్ర రాజు,బాను ప్రకాష్ రెడ్డి హాజరయ్యి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వరదయ్యపాలెం మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి,తిలక్ బాబు,దామోదర రెడ్డి, చిన్నా, మహేంద్ర వినోద్, భాస్కర్, బాబు విచ్చేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు జిల్లా నాయకులు రాకేష్, బి యన్ కండ్రిగ మండల నాయకులు, కార్యకర్తలుశాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో గురునాథం మాట్లాడుతూ పార్టీకి సుదీర్ఘ సేవలందించిన నన్ను పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి గుర్తించి రాష్ట్ర స్థాయిలో పదవిని అప్పగించడం సంతోషంగా ఉందని,ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ పెద్దలకు,వైసీపీ పార్టీకి రుణపడి ఉంటానని, ఇంతటి ప్రేమా ఆప్యాయతలు చూపిస్తూ ఈకార్యక్రమం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు మణినాయుడుకు, ముఖ్యఅతిథిగా విచ్చేసిన నూకతోటి రాజేష్‌కి, వరదయ్యపాలెం మండల నాయకులకు, బీఎన్‌కండ్రిగ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వైస్ ఎంపీపీ బాబురెడ్డి మాజీ ఎంపిపి మాణికల వెంకటమ్మ, సీనియర్‌నాయకులు సాయి నాయుడు, కోటేశ్వరరావు, జయచంద్రనాయుడు, మాజీ సర్పంచ్ గురవయ్య, ప్రసాద్ పాల్, బి.దశకుమార్, వెంకటాద్రి, దినకర్ బాబు, కృష్ణయ్య, చంద్ర, కేశవులు, మిథున్ రెడ్డి ఫాలోవర్ కిరణ్ యాదవ్, కార్యకర్తలు, యువ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**- చంద్రగిరి ఈద్గా మైదానంలో ముస్లింలతో కలసి ప్రార్థనలు చేసిన పులివర్తి వినీల్..**
**- పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం**
**- త్వరగా షాది మహల్ ను పూర్తి చేస్తాం : పులివర్తి వినీల్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** ముస్లింలకు పవిత్ర రంజాన్ పండుగ (ఈద్ – ఉల్ – ఫితర్) శుభాకాంక్షలు తెలుపుతూ భక్తి శ్రద్ధలతో సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. సోమవారం ఉదయం చంద్రగిరి ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క ముస్లిమ్ సోదరులకురంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదేలాగా సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా షాది మహల్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. రంజాన్ పండుగ ఈద్–ఉల్–ఫితర్ అన్నది ముస్లిములుజరుపుకునే ముఖ్యమైన పండుగ అని, ఇది ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో గడిపే రంజాన్ నెలకు ముగింపు రోజు అని, సఖ్యతకు, త్యాగానికి ప్రతీక అని ముస్లింలు సుఖ సంతోషాలతో పండుగను జరుపు కోవాలని పులివర్తి వినీల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా,పల్లినేనిసుబ్రహ్మణ్యంనాయుడు, టిడిపి నాయకులురమేష్ రెడ్డి, ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనంజయ రెడ్డి,హుస్సేన్, మహమ్మద్ బాషా, మైనారిటీ ప్రెసిడెంట్ మన్సూర్,మునిరత్నం రాయల్,గురునాథం రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, రాజా రాయల్, డిస్ గోపి, వినోద్ రెడ్డి, శంకర్, సునీల్, మన్సూర్, మస్తాన్, కేకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 2 నుండి 4 వరకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** టీటీడీ అనుబంధం ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 2న ఉదయం 8 నుండి 11.15 గంటల వరకు వైదిక కార్యక్రమాలు, వాస్తుహోమం, సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు కళాపకర్షణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న ఉదయం 8.15 నుండి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు జీవ ధ్వజస్తంభ మహా శాంతి అభిషేకం, పూర్ణాహూతి జరుగనుంది. ఏప్రిల్ 4న ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు మహా పూర్ణాహూతి, కుంభ ప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన విప్ థామస్



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు. ఈ పవిత్ర రంజాన్ మాసం మీ కుటుంబాలకు సుఖసంతోషాలను, ఆరోగ్యాన్ని మరియు శాంతిని తీసుకురావాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను. ఈ పవిత్ర ఉపవాసం, ప్రార్థనలు, దానం, పరస్పర సహాయ సహకారాలు మానవత్వాన్ని మరింతగా పెంపొందించేలా మారాలని కోరుకుంటున్నాను. సామరస్యంతో, ప్రేమతో, శాంతితో మనమంతా కలిసి సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం.



# ముస్లింల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ముస్లింల సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ఈద్గా మైదాన సమస్యను సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈద్గా మైదానంలో సోమవారం జరిగిన రంజాన్ ప్రార్థనల్లో ముస్లీం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రార్థనలు అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ దివ్య ఖురాన్ అవతరించిన నెల కావడంతో ముస్లీంలకు రంజాన్ నెల ప్రత్యేకమైనదన్నారు. క్రమశిక్షణ, దానగుణం, భక్తి భావన కలయిక రంజాన్ నెలని ఆయన చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇమామ్ లు, మౌజన్ లకు నెలకు ఐదు వేలు, పదివేల రూపాయులు అందిస్తోందని ఆయన తెలిపారు. అలాగే మసీదుల నిర్వహణ కోసం ఐదు వేల రూపాయలను ఇస్తోందని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ముస్లీంలను ఓట్ బ్యాంక్ గానే చూసిందని ఆయన ఆరోపించారు. ఈద్గా మైదాన వివాద పరిష్కారానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుకు ముస్లీం పెద్దలు సూచించిన సవరణలను ప్రధాని మోది దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల తీసుకెళ్ళే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, రాష్ట్ర యాదవ సంఘం కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శులు మబ్బు దేవనారాయణ రెడ్డి, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్య , డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్ కే బాబు, వరికుంట్ల నారాయణ, ఈద్గా కమిటీ చైర్మన్ ఎస్ఎండి రఫీ,మహబూబ్ బాషా, మహేష్ యాదవ్, మునిశేఖర్ రాయల్, జనసేన నాయకులు రాజా రెడ్డి, నైనార్ శ్రీనివాస్, జీవకోన సుధా, బాబ్జీ, ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఆముదాల వెంకటేష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- భక్తిశ్రద్ధలతో మైనారిటీలు ప్రార్థనలు**
**- చరవాణీ ద్వారా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సందేశం**
**- నాడు గోపాలన్న.. నేడు సుధీరన్న**
**- అభివృద్ధి ప్రధాతలగా మైనారిటీల కితాబు**
**- నేడు 50 లక్షలతో ఈద్గా అభివృద్ధి పనులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలో రంజాన్ పండగ పర్వదినం వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు. పెద్దమసీదు, చిన్నమసీదు, కుమారస్వామి తిప్పవీధి తదితర ప్రాంతాల్లోని మసీదులు, ఈదులగుంట ఈద్గా, అయ్యలనాయుడు చెరువులోని ఈద్గాతోపాటు పలు పవిత్ర ప్రదేశాల్లో ముస్లీంల ప్రార్ధనలు జరిగాయి. ఆయా ప్రార్ధనల్లో మతపెద్దలు రంజాన్ సందేశాన్ని వినిపించి అందులోని విషయాలను వెల్లడించారు. అనంతరం మైనారిటీ సోదరులు, సోదరీమణులు ఒకరి నొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. శ్రీకాళహస్తి నియోజవకర్గంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రత్యేక సమావేశం ఉండడంతో ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనలేక పోయారు. అందుకు పరిస్థితిని అర్థం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా చరవాణీ ద్వారా ఎమ్మెల్యే తన సందేశాన్ని వినిపించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్ధనలతో రంజాన్ మాసం ముగిసిందన్నారు. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయాగుణం మైనారిటీ వర్గంలో మానవత్వానికి ప్రతిరూపంగా పేర్కొన్నారు. రంజాన్ మాసం ఖురాన్ అవతరణకు చిహ్నంగా భావిస్తారని చెప్పారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, కరుణ స్ఫూర్తిని పెంపొందించి విజయం కలగాలన్నారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన అల్లా కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని అకాంక్షించారు. శ్రీకాళహస్తిలో బొజ్జల కుటుంబం చేసిన అభివృద్ధి కంటికి కనిపిస్తోందని పలువురు ముస్లీంలు కొనియాడారు. నాడు ఈదులగుంట, అయ్యలనాయుడు చెరువులో ఈద్గాలకు స్థలాలను కేటాయించి స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మైనారిటీలు సంక్షేమం కోసం కృషి చేశారని తెలిపారు. తర్వాత ఆయన తనయుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆ వారసత్వాన్ని స్వీకరించి ముస్లీంల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటు పడుతున్నరని చెప్పారు. గోపాలన్న తర్వాత మైనారిటీ లు సంక్షేమం ప్రకటనలకే పరిమితమైందే కానీ కంటికి కనిపించ లేదన్నారు. ఇప్పుడు సుధీరన్న రాకతో మళ్లీ పరుగులు పెడుతోందన్నారు. అసెంబ్లీ వేదికగా మైనారిటీలు సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై స్వరం వినిపించి అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. మాటలతోనే కాక చేతలలో కూడా చూపించిన ఏకైక వ్యక్తిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నిలిచారని అభినందన జల్లు కురిపించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈదులగుంట ఈద్గాను సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా నూతన నమాజ్ వాల్ ను సాంప్రదాయ ప్రకారం అకర్షనీయంగా నిర్మించారని తెలిపారు. దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఈద్గా అవరణలోని షాదీమహాల్ కు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు ఈద్గా అభివృద్ధి పనులను 50 లక్షలు వెచ్చించి చేయించారని తెలిపారు. చేయాల్సిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయని ఇఫ్తార్ విందు సందర్భంగా ఎమ్మెల్యే చెప్పడంతో మైనారిటీలు సంక్షేమానికి శ్రీకాళహస్తిలో మంచి రోజులు వచ్చాయని అనిపించిందన్నారు. నాడు గోపాలన్న.. నేడు సుధీరన్నలు ముస్లీంలకు అభివృద్ధి ప్రధాతలుగా నిలుస్తున్నారని మైనారిటీ సోదరులు తెలిపారు.








## నాటు బాంబు పేలి వ్యక్తికి తీవ్ర రక్త గాయాలు

**- అటవీ అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**వి.కోట మేజర్‌న్యూస్:** వి.కోట నాటుబాంబు పేలి వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో సోమవారం రాత్రి చోటు చేసుకున్నది.స్థానికులు కథనం మేరకు వివరాలు మండల పరిధిలోని తోటకనుమ పంచాయితీ కస్తూరి నగరం గ్రామానికి చెందిన నజీర్ భాష కుమారుడు ఖాదర్ బాషా 42 రంజాన్ పండగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉండి ప్రార్థనలు చేసుకుని విచ్చేసిన బంధువులతో కలిసి సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు.తమ పొలాల వద్దకు వెళ్లి పశువులకు గడ్డి తీసుకొని రావడానికి వెళ్లగా అప్పటికే సదరు గ్రామానికి చెందిన వన్యమృగాలను వేటాడే వేటగాళ్లు నాటు బాంబులు తయారు చేసి అక్కడక్కడ పెట్టడంతో మబ్బులో త్వరగా పశువులకు మేత తెచ్చేందుకు నడుచుకుంటూ వెళ్ళగా వేటగాళ్లు ఉంచిన నాటుబాంబును తెలియకుండా కుడికాలు తగలడంతో కుడికాలు పాదం రెండుగా చీలిపోయి తీవ్రంగా రక్తం శ్రావమౌతూ ఉన్నది. హుటా హుటిన కుటుంబ సభ్యులు వీకోట ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చి ప్రథమ చికిత్స అనంతరం రక్తం ఆగకపోవడంతో 108 వాహనం ద్వారా మెరుగైన చికిత్స కోసం కుప్పంకు తరలించారు. ఈ మేరకు పోలీసులు ఎటువంటి ఫిర్యాదు అందలేదు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రతిరోజు అడవి సమీపాన ఉన్న గ్రామాలకు చెందిన కంత్రి వేటగాళ్లు వన్యమృగాలను నాటు బాంబులు, నల్ల మందు ద్వారా నాటు తుపాకీలతో రకరకాలుగా వన్యప్రాణులను వేటాడుతూనే ఉన్నారు. మరి కొంతమంది టార్చ్ లైట్ ద్వారా కుందేళ్లను వేటాడుతున్నారు.సంబంధిత బీటు అటవీ శాఖ అధికారులకు తెలిసినప్పటికీ నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారు.జిల్లా అధికారులు డిఎఫ్ఓ స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వన్యమృగాలకు నాటు తయారుచేసి పెట్టిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నాగూర్ కాలనీలో రంజాన్ సంబరాలు



**రామచంద్రపురం మేజర్‌న్యూస్:** మండలంలోని కుంట్రపాకం పంచాయతీ నాగూర్‌కాలనీలో రంజాన్ సంబరాలు మిన్నంటాయి. రంజాన్ పర్వదిన వేడుకల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా గ్రామస్తులు శివార్ల నుంచి పువ్వులు చల్లి, బాణాసంచా పేల్చుతూ తమ భుజాలపై ఎత్తుకుని మసీదు వరకు తీసుకు వెళ్లారు. గ్రామానికి మైనారిటీ సోదరులు మోహిత్ రెడ్డిపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ముస్లీం సోదరులు తమ దైన శైలిలో తలకు టోపీపెట్టి భుజంపై రుమాలు వేసి మసీదులోనికి ఆహ్వానించారు. ప్రత్యేక ప్రార్థనలు చేసిన తరువాత చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ అధ్యక్షులు కర మల వల్లీ ఇంట విందుకు హాజరయ్యారు. అనంతరం అదే పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు శివ ఇంటికి వెల్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వారి ఆతిథ్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు మాదవరెడ్డి, యశోద, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, భూను ప్రకాష్‌రెడ్డి, గణపతిరెడ్డి, చిన్నియాదవ్, సెల్వం, కోటి, వెంకటరమణ, రాజ, మన్నూరు శివ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## మండలం అంతటా రంజాన్ వేడుకలు



**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రంజాన్ పండుగను ఘనం గా జరుపుకొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినం ఈద్ ఉల్ పితర్ పండుగని నిర్ణయించి అల్లా రక్షణ కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో కొత్త వస్త్రాలు ధరించి పరిమళ ద్రవ్యాల వాతావరణంతో ధనిక బీద తేడా లేక సహృదయాలతో అందరికీ మంచి జరగాలని అలింగనం చేసుకొని ఉదయం గ్రామ వీధులలో పండగ సందర్భంగా యువత రంజాన్ కు సంబంధించిన పాటలు పాడుతూ అందరిని మసీదుకు రావాలని చెప్తూ మసీదులకు చేరుకున్నారు. మసీదులు నుండి ప్రార్తనలు చేసు కుంటూ ఊరి బయట ఈద్గాలో మంచి బుద్ధి జ్ఞానం ప్రవర్తన ఆరోగ్యాన్ని ప్రసాధించాలని అల్లా ను స్మరిస్తూ భక్తి శ్రద్దలతో నమాజ్ చేసుకున్నారు ఈ పండుగ సందర్బంలో ఆధ్యాత్మిక చింతనతో ద్వేషాలను విడనాడి ప్రేమాను రాగాలతో అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ రంజాన్ పండుగని మండలంలోని రాళ్ళబుదుగూరు, ములుగు కృష్ణాపురం, డుంకుమాని పల్లి, కేపీ మిట్ట, శాంతిపురం మరియు పలు గ్రామాల ముస్లిం సోదర్లు రంజాజ్ పండుగని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వక్ఫ్ సవరణ బిల్లు 2024 కు వ్యతిరేకంగా ముస్లిం సోదరులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలియజేశారు.వక్ఫ్ పరిరక్షణకు ముస్లిలు అందరూ నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు.

## పోలీస్ స్టేషన్ లో ప్రతి మంగళవారం గ్రీవెన్స్ డే

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు .ప్రతి మంగళవారం ఎస్ డి పి ఓ పలమనేరు వారిచే పబ్లిక్ గ్రీవెన్స్ డే ను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందికావున పిర్యాదు దారులు ఎవరైనా ఉంటే వచ్చి వారి సమస్యను తెలుపవచ్చు.

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 7 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఏప్రిల్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ మొత్తాన్ని ఉ 7గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా లో 2,65,067 మంది ఫించన్ దారులకు రూ. 112.79 కోట్లు ఏప్రిల్ మాసంలో ఫించన్లు పంపిణీ చేయాలని ఒకటో తారీకు ని 100% పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందర చర్యలుతీసుకోవాలన్నారు. అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా మంగళ వారం ఉ.7 గంటలకు పెన్షన్ల పంపిప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గత నెలలలోవివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయబడునన్నారు. పింఛన్ పంపిణీ సమయంలో ముందు గా పెన్షన్ లబ్ది దారునికి నమస్కారం చేసి గౌరవంగా పింఛన్ పంపిణీ చేయాలనన్నారు. పెన్షన్ పంపిణీకి కేటాయించిన సిబ్బంది నిర్ణీత సమయానికి ముందు గానే పెన్షన్ పంపిణీ ప్రదేశానికి చేరుకొని నిర్దేశించిన సమయానికల్లా పెన్షన్ పంపిణీని ప్రారంభించాలన్నారు. ఎం పి డి ఓ లు, మునిసిపల్ కమిషనర్ లు పగడ్బందీ గా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# పదవికి వన్నె తెచ్చేలా పనిచేస్తా : నరసింహ యాదవ్




**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తానని యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నరసింహ యాదవ్ చెప్పారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం 1982 నుండి పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, ఎన్టీఆర్ అభిమానిగా,నారావారి కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో 43 ఏళ్ల రాజకీయ జీవితంలో పార్టీలో అత్యధిక పదవులలో, ఆ పదవులకే వన్నె తెచ్చేలా పనిచేశానన్నారు. నాటి నుండి నేటి వరకు పార్టీ ఆదేశానుసారం, రాష్ట్రస్థాయి పదవులు, జిల్లాస్థాయి పదవులే కాకుండా పార్టీ పరిశీలకులుగా కూడా వివిధ ప్రాంతాలలో పనిచేశారన్నారు. ఎక్కడ గాని నాకిచ్చిన బాధ్యతను విస్మరించకుండా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి పార్టీ ఎదుగుదలకు కృషి చేశానన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు తదనగుణంగా ఆయన ఇచ్చే ఆదేశాలను తూచా తప్పకుండా పాటించానన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హాయంలో ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో ఒక్కసారి కూడా మీటింగ్ నిర్వహించినట్లుగా రుజువులు లేవని, మినిట్ బుక్ కూడా మెయింటైన్ చేయలేదన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రతి మూడు నెలలకు ఓసారి మీటింగ్ జరిపి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యాదవ సామాజిక వర్గానికి సంబంధించిన వారికి కార్పొరేషన్ ద్వారా ఎటువంటి మేలు జరుగుతుందో వాటన్నింటినీ తెలుసుకొని తదనుగుణంగా వారికి మేలు చేయాలని ఆలోచన ఉందని, దీనికి ఉన్నతాధికారులు తగిన సహకారాన్ని అందించాలని ఇప్పటికే కోరానన్నారు. అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఆయా ప్రాంత యాదవుల పరిస్థితిని సమీక్షించి వారికి ఆర్థిక చైతన్యం చేయడానికి కార్పొరేషన్ ద్వారా ఉన్న అవకాశాలను పరిశీలిస్తామన్నారు. తిరుపతిలో బీసీ భవన్, జగజ్జీవన్ రామ్ భవన్, కాపు భవన్ ముఖ్యంగా జర్నలిస్టు సోదరులకు హౌసింగ్ ద్వారా ఇళ్లను కేటాయించడానికి ప్రత్యేక లక్ష్యంగా పనిచేస్తానన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజల అభివృద్ధి కోసం దశాబ్దాల నుండి తమ కుటుంబం పోరాడుతోందన్నారు. తిరుపతి లో ఏప్రిల్ నాలుగో తేదీన శు క్రవారం ఉదయం 9 గంటలకు టవున్ క్లబ్ ఎన్టీఆర్ విగ్రహం నుండి తుడ కార్యాలయం వద్ద గల "కచపి"ఆడిటోరియం వరకు ర్యాలీ లో పాల్గొని అనంతరం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొంటాము అని నరసింహా యాదవ్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు దంపూరు భాస్కర్ యాదవ్, పుష్పావతి యాదవ్,, యాదవ సంఘం నాయకులు కట్టా జయరాం యాదవ్, బిసి నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య సుబ్బుయాదవ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పెనుమూరులో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ముస్లిములు అతి పవిత్రమైన రంజాన్ పండుగను సోమవారం ఘనంగా చేపట్టారు. పెనుమూరులో స్థానిక నూరాని మజీద్‌లో రంజాన్ పండుగను నిర్వహించారు. ఎంతో భక్తి నెలరోజులు పాటు కఠోర దీక్షలో ఉపవాస నిర్వహించి అల్లా రసూల్ ప్రార్థన చేపట్టారు. ఈ రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం నుండి ఐదు పూటల ఎంతో కఠోర దినోత్సవ నమాజులు చేపడుతూ ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. దీంతో చివరి రోజున ఆదివారం సాయంత్రం నెలవంకను చూసి మరుసటి రోజు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను నిర్వహించేందుకు మత పెద్దలు గురువులు ఆదేశించారు. దీంతో సోమవారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు. ప్రతి ఏడాది హిందూ, ముస్లిం సోదరులు కలిసి ఇక్కడ రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తి దాయకమన్నారు. 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు ఉండి అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు. పెనుమూరు ఎస్సై రామచంద్రయ్య ముస్లింల మత ప్రార్థన వద్ద ఎటు వంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత గురువు, మజీద్ ముతవల్లి రఫీ, మౌజన్ ఇక్రమ్, కరీం ఖాన్, ఇమ్రాన్, సిరాజ్ భాష, ఆజాద్, రెహమాన్,గఫూర్, ఇస్మాయిల్, ఆసిఫ్, ఖాదర్ బాషా, మహమ్మద్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డును ఆక్రమించిన తోపుడు బండ్లు తొలగింపు



**నగరి, మేజర్‌న్యూస్:** స్థానిక బస్టాండ్ ఎన్‌టిఆర్ సర్కిల్ నందు రోడ్డుపై అమ్ముతున్న తోపుడు బండ్లు వ్యాపారస్తులు, పండ్ల, పూల వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించి రోడ్డుపై అమ్ముతున్న కారణంగా వాహన దారులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యలపై అరాతీసి నగరి సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ మరియు పోలీస్ సిబ్బంది కలిసి రోడ్డుపై ఆక్రమించిన వ్యాపారస్తుల బండ్లను అడ్డు తొలగించి రోడ్డుపై రాకుండా నియంత్రణ చేశారు. అనంతరం ఇది పునరావృతం కాకుండా తిరిగి రోడ్డుపై వచ్చిన వారిపై చర్యలు తీసుకోబడునని సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ హెచ్చరించారు.

# అగ్నిప్రమాదంలో 10 ఎకరాల మామిడి తోట దగ్ధం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శివాడి గ్రామానికి చెందిన పదిమంది రైతులకు చెందిన సుమారు పది ఎకరాల మామిడి తోట అగ్నిప్రమాదంలో కాలిపోయినట్లు స్థానిక మండల పోలీసులకు సోమవారం బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. శివాడి గ్రామానికి చెందిన నందగోపాల్, నాగరాజ, మునస్వామి, శ్రీనివాసులు. రాజన్న, సావిత్రమ్మ, వెంకటేశు, గోపి, విజయరామి రెడ్డిలు నిడిగుంట రెవెన్యూ గ్రామ దాఖలాలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద వారికి చెందిన భూములలో 2008-09 సంవత్సరంలో మామిడి మొక్కలు నాటారు. గత 5 సంవత్సరాలుగా మామిడి తోటలో వచ్చే ఫలసాయం విక్రయించుకుని జీవించేవారు. సుమారు 10 ఎకరాల మామిడి తోటలకు ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మామిడి తోట కాలి పోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మామిడి చెట్లతో పాటు కొంత మంది పొలాల్లోని బోరు. డ్రిఫ్, పైపులు కూడా అగ్నికి ఆహుతి అయినట్లు కూడా వారు పేర్కొన్నారు. కాపుకు వచ్చిన మామిడి చెట్లు కాలిపోవడంతో ఎలా జీవించాలో అర్థం కావడంలేదని కావున అగ్నిప్రమాదంలో కాలిపోయిన మామిడి చెట్లను పరిశీలించి న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**నగరి, మేజర్ న్యూస్:** నగరిలో అత్యంత వైభవంగా ముస్లింలు రంజాన్ పండుగలు జరుపుకున్నారు, జామియా మసీదు నందు నమాజ్ ముగించుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ఇస్లాం మతం ఆచారాల ప్రకారం, ఉపవాసాన్ని విరమించడానికి, ఉపవాసం ప్రారంభించే ముందు సెహ్రీ, ఇఫ్తార్ నిర్వహిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, రంజాన్ తొమ్మిదో నెలలో.. అది కూడా చంద్రుడు కనిపించిన తర్వాతే ప్రారంభమవుతుంది. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను పాటించాలి. వీటిని మూడు అష్రాలుగా విభజించారు. తొలి పది రోజుల ఉపవాస కాలాన్ని రహ్మత్ అని, రెండోసారి వచ్చే 10 రోజుల కాలాన్ని బర్కత్ అని, చివరి 10 రోజుల్లో వచ్చే ఉపవాస కాలాన్ని మగ్ఫిరత్ అని అంటారు. రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే చాలు ముస్లింలందరూ ఉపవాస దీక్షలను ప్రారంభిస్తారు. అరబిక్ నిఘంటువులో ఉపవాసాన్ని సౌమ్ అని అంటారు. ఫార్సీలో ఉపవాసాన్ని రోజా అని అంటారు. ఈ ఏడాది పవిత్ర మాసం మార్చి 2వ తేదీ ఆదివారం నుంచి ప్రారంమై ఆదివారంతో ముగిసింది.

# ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మృతి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, చిత్తూరు ఉప విద్యా శాఖ అధికారి చంద్రశేఖర్ ఉదయం హైదరాబాదులోని ఇమేజ్ హాస్పిటల్ యందు చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలియడంతో విద్యా శాఖకు దిగ్భ్రాంతి కలిగించింది ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూతలపట్టు నందు పాఠశాల సిబ్బంది, మండల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ నేతాజీ పాల్గొని ఆయన సేవలను కొనియాడిరి స్నేహశీలి, మృదు శుభావి, వృత్తి పట్ల అంకితభావం కలిగిన మంచి మనిషి ఆకస్మిక మరణం విద్యాశాఖకు తీరని లోటు అని కొనియాడారు. పాఠశాల సిబ్బంది లోకనాథ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నాదముని, మోహన్ రెడ్డి, రామిరెడ్డి, మోహన్, సుబ్రహ్మణ్యం మండల ఉపాధ్యాయులు రెడ్డప్ప నాయుడు, గణేష్ సుబ్రహ్మణ్యం మొదలగువారు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# ఘనంగా రంజాన్ వేడుకలు



**చౌడపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు మేధార దొడ్డి సంత గేటుల పొద్దగల మసీదుల నుంచి ముస్లింలు పట్టణంలో ర్యాలీగా వెళ్లి చెడుగుట్లపల్లి రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు అదేవిధంగా దాదేపల్లి, కాన్సాబ్, మెట్ట బుట్టకపల్లి, ఏ కొత్తకోట, కోటూరు అంకుతోటపల్లి మర్రిమాకులపల్లి తదితర గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు మసీదుల్లోనూ ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు హిందూ ముస్లిం సఖ్యతను చాటుతూ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

# రంజాన్ రోజున ముస్లింల నిరసన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండలంలోని బండకింద పల్లెలో రంజాన్ పండుగ రోజు మసీదు ఎదురుగా ముస్లింలు సోమవారం నిరసన తెలియజేశారు. రంజాన్ పండుగకు ఈద్గా వద్దకు ముస్లింలు ప్రార్థన చేసేందుకు వెళుతూ మసీదు వద్ద చేరుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లీం మత పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. బిల్లుతో ముస్లింల ఆస్తులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఆస్తులు ముస్లీం సమాజానికి చెందినవని వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం అవసరం లేదన్నారు. ముస్లీంలకు సంబంధించిన మసీదు భూములు, ఈద్గా భూములు, దర్గా భూములు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఈ భూములపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం అవసరం లేదని తెలిపారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీల హక్కుల అరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్ల రిబ్బన్ లతో శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ లు, మౌజన్లు, ముస్లిం మత పెద్దలు, ముస్లీం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

-ముస్లింలకు అల్లా దీవెనలు అందాలి.. రంజాన్ వేడుకల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చంద్రగిరి ఈద్గామైదానంలో సోమవారం జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ పండుగహిందూ, ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఇలాంటి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. నెల రోజుల పాటు ఉపవాసాలు చేపట్టి పవిత్ర మనస్సుతో అల్లాను ధ్యానించడం శుభ పరిణామం అన్నారు. రంజాన్ మాసం పవిత్ర మాసంగా పరిగణించే ముస్లీంలకు మంచి జరగాలని, ఆకుటుంబాలకు అల్లాదీవెనలు అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు. అంతకు ముందు ముస్లీంమత గురువుల ఆశీస్సులు తీసుకున్న మోహిత్ రెడ్డి ప్రార్థనలు పూర్తి చేసుకున్న ప్రతి ముస్లీంలతో కరచాలనం చేస్తూ ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుకొట్టాల చంద్రశేఖర్ రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, మస్తాన్, జార్ బహర్, మాధవ రెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సూరి, కోటీశ్వరరెడ్డి, సిద్ధిక్ భాషతో పాటు వైకాపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పెద్ద దళితవాడకు చెంద పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన ఇంటి యజమాని విజులయ్య కుటుంబాన్ని. దగ్ధమైన ఇంటిని పరిశీలించి సంబంధిత అతిథి అధికారులకు తెలియజేసి నష్టపరిహారం వచ్చే విధంగా చేసి, కుటుంబాన్ని ఆదుకుంటామని తెలియజేసి, తక్షణసాయంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన.ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ చార్ట్ సర్క్యూట్తో దగ్ధమైన ఇంటిలో బట్టలు, టీవీ, వంట పాత్రలు, బియ్యము, కాయగూరలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొదలగునవి కాలిపోయాయి కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, మండల అధ్యక్షులు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి సెల్వి, టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జగదీష్, చంద్ర, పంచాయతీ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి సునీల్, జన సైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# శ్రీకొండ మల్లీశ్వరస్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్య నిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.



# శ్రీకాళహస్తి దేవస్థానంలో బజంత్రీ, డోలు మల్లికి ముఖ్యమంత్రిచే ఉగాది పురస్కారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో డోలు మల్లికార్జున్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత పురస్కారాన్ని అందించారు. తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా కళారత్న బిరుదును, పురస్కారాన్ని... అందుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర మంత్రులకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# త్యాగానికి దాతృత్వానికి ప్రతీక రంజాన్

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరంలోని మసీదులో సోమవారం వైభవంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించి మత పెద్ద ఇమాం సాబ్ రంజాన్ యొక్క విశిష్టతను వివరించారు. క్రమశిక్షణకు దాతృత్వానికి ధార్మిక చింతలతో చేపట్టిన నెల రోజులు ఉపవాస దీక్ష లు,నెలవంక దర్శనం అంతంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం పెద్దలకు వివరించారు. అమావాస్య మూడవ రోజు నల్ల వంక దర్శించుకున్న పండుగ ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం కమిటీ అధ్యక్షులు హమీద్ ఖాన్ హిందూ ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బంది మసీదు శుభ్రం చేసి పారిశుధ్య పనులు నిర్వహించారు. మసి చెట్టు విద్యుత్ దీపాలుగా ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ అనారోగ్యంతో మృతి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లాకు చెందిన రచయిత విమర్శకుడు, ద్రావిడ విశ్వవిద్యాల యం మాజీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ అనారోగ్యంతో హైదరాబాదులో సోమవారం ఉదయం మరణించారు. వారి మృతి తెలుగు సాహిత్యానికి తీరని లోటు అని ఉమ్మడి చిత్తూరు జిల్లా రచయితల సమన్వయకర్తలు పలమనేరు బాలాజి, సాకం నాగరాజ సంతపాన్ని తెలిపారు. పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ఆర్ .మాధవ్, ప్రధాన కార్యదర్శి డి. కుమారస్వామి రెడ్డి, రచయితలు జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, దోర్నాధుల సిద్ధార్థ, జి.శ్రీనివాస, మల్లిచెట్ల దేవేంద్ర తదితరులు ఆచార్య తుమ్మల రామకృష్ణ ఆకస్మిక మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

# శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో ఇరిగేషన్ ఇంజనీర్ మదన గోపాల్



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవస్థానానికి కుటుంబ సభ్యులతో ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మదన గోపాల్ విచ్చేశారు. వారికి ఆలయ మర్యాదలతో మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పరశురామేశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించి, స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ బత్తల గిరి నాయుడు, కార్యనిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికే రోబోటిక్స్ కంపెనీతో ఒప్పందం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో విద్యార్థులను యువశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతోనే రోబోటెక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సతీష్ చెప్పారు. సోమవారం స్థానిక సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చైర్మన్ ఎస్ ప్రియాంక అధ్యక్షతన రోబోటిక్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ 2డి,3డి, ఏఎల్ రోబోటిక్స్లో ప్రతి శుక్రవారం ప్రయోగాత్మకంగా ప్రదర్శన ఉంటుందన్నారు. అయితే మారుతున్న వాతావరణం,పనులకు అనుగుణంగా ఉండే రోబోట్ల అభివృద్ధిలో కూడా ఈ సాంకేతికత ఉపయోగిస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే భవనాల మిషనరీ,నిర్మాణ శైలి, సృజనాత్మకత వంటివి పెంపొందించుకునే అవకాశాలు ఉందన్నారు. తదనంతరం రోబోటిక్స్ వాటి పనితీరు వంటి విషయాలపై ప్రయోగాత్మకంగా ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. అంతకు మునుపు రోబోటేక్ కంపెనీతో సన్ రైస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సతీష్ దీనిపై ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్ రైస్ ప్రిన్సిపాల్ ఆశగోపాల్, ఉపాధ్యాయులు నిర్మల,ఉమ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మండలం వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు జరుపుకుంటున్నారు. ఉపవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో నెలరోజుల పాటు నియమనిష్టలతో గడిపిన ముస్లింలు రంజాన్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. స్థానికంగా ఉన్న ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింలకు అతి ముఖ్యమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనంతో సోమవారం రంజాన్ పర్వదినంగా ముస్లిం పెద్దలు నిర్ణయించారు. దీంతో ఉదయం నుంచే ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేట లోని జామియా, మక్కా, అమిర్మ షా వలి మసీదుల వద్దకు ముస్లింలు పెద్దసంఖ్యలో చేరుకుని ప్రార్థనలలో పాల్గొన్నారు. మౌలానాలు వారితో ఖురాన్ పఠనం చేయించారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా వయోభేదం లేకుండా అందరూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అదేవిధంగా పేద ముస్లింలకు వారి శక్తికొద్దీ దానాలను చేశారు. మాజీ ఎంపీ నెల వల సుబ్రహ్మణ్యం, యువ నాయకులు నెలవల రాజేష్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ లోపు ముస్లింలకు ఈద్గాను ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. కుల మతాలకు అతీతంగా 9 ఏళ్ల తర్వాత జరగనున్న అమీర్ షావలి గంధ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పూతలపట్టులో రంజాన్ వేడుకలు



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ పురస్కరించుకొని సోమవారం పూతలపట్టు మండలంలోని పూతల పట్టు. టి రంగంపేట. రహమత్ నగర్ పాటూరు. తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసి భాయ్ భాయ్ అంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర క్రియల్లో పాల్గొన్న కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బా రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం నాడు జరిగిన వైవి సుబ్బా రెడ్డి తల్లి యారం పిచ్చమ ఉత్తర క్రియల్లో మండలంలోని చిల్లకూరు గ్రామానికి చెందిన వై.య. స్సార్. సి. పి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.



# లారీ ఢీకొని ఒకరి మృతి ... మరొకరికి గాయాలు

**బంగారుపాలెం మేజర్‌న్యూస్ :** బంగారుపాళ్యంలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మొగిలి సమీపంలో పాల లారీ ద్విచక్ర వాహనం ఢీకొని రాజేశ్వరి (45) మృతి చెందగా భర్త చంద్ర శేఖర్ గాయపడ్డారు. అతన్ని బంగారుపాలెం హాస్పిటల్ నుండి చిత్తూరు గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారు. అరగొండ విలేజ్. వీరు మొగిలి టెంపుల్ కు వెళ్లి దర్శనం ముగించుకొని తిరుగు ప్రయాణంలో మొగిలి సమీపంలో వెనుక వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొనడంతో రాజేశ్వరి మృతి చెందినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. గాయపడిన వారిని బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.








# వేగం వద్దు ప్రాణం ముద్దు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం బస్టాండ్ ఆవరణలో ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మానవ హక్కులు సామాజిక అభివృద్ధి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్గాల రవిబాబు వాహన చోదకులను, ఆటో డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్‌లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ అతివేగంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపడం ఎంతో ప్రమాదమని ఒక్క క్షణం ఆలోచించి ప్రమాదం జరగకుండా శిరస్త్రానం ధరించి మద్యం సేవించకుండా వాహనం నడపడం వల్ల ప్రాణాలు రక్షించుకోవచ్చునని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు అధిక్రమించి వేగంగా వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల వల్ల మీతో పాటు మీ కుటుంబ సభ్యులు బాధపడే పరిస్థితి ఉన్నదని కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాద రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రమాద రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నదే మా ఆకాంక్ష అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి. బొబ్బిలి రెడ్డి. మస్తాన్. పోలీసు సిబ్బంది. కరుణాకర్, ప్రసన్న, సౌందర్య రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమర్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రంజాన్ పర్వదినం సందర్భంగా పలమనేరు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు. ఎన్. అమరనాథ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆ అల్లా దేవుడు ముస్లింలపై మెండుగా ఉండాలని కోరి ప్రార్థించారు. అనంతరం 30 రోజులు ఉపవాస దీక్షలు చేపట్టడం జరిగిందన్నారు. సోమవారంతో నెలవంక దర్శనం కనిపించడంతో రంజాన్ పండుగను అత్యంత పవిత్రంగా ఈద్గా దర్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారందరూ భక్తిశ్రద్ధలతో అల్లా దేవుణ్ణి ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాజా, చాంద్ బాషా, మా భాష, అప్రోచ్, రోషన్, జిలాని, నదీమ్, అమానుల్లా, వారితోపాటు టిడిపి నాయకులు జనతా బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, కుట్టి,బ్రహ్మయ్య, గిరి, నాగరాజా, కోటి, బిఆర్సి కుమార్,శ్రీధర్, సుబ్రహ్మణ్యం గౌడు, మదన్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సోమవారం టిడిపి సీనియర్ నాయకుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఐదవ క్లస్టర్ ఇంచార్జ్ బిజి.కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహం నందు పార్టీ నాయకులు మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బైరాగిపట్టెడలోని మాతృశ్రీ అనాథాశ్రమానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం తిమ్మినాయుడుపాలెం దగ్గర ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహం వద్ద 500 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ సమీపంలోని విష్ణు నివాసం ఎదురుగా టాక్సీ స్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం బైరాగిపట్టెడ లోని కృష్ణ యాదవ్ కార్యాలయం నందు కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కృష్ణ యాదవ్ మాట్లాడుతూ..తన యొక్క ప్రతి జన్మదినం రోజున వెయ్యి మంది పేదలకు అన్నదానం చేయడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తుందన్నారు. భవిష్యత్తులో తన పుట్టినరోజున మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,టిడిపి సీనియర్ నేత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ,కార్పొరేటర్ అన్నా అనిత యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకురాలు పుష్పావతి, దంపూరి భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# వాకర్స్‌కు మజ్జిగ పంపిణీ

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం స్థానిక ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు వాకింగ్‌కు విచ్చేసే వాకర్స్‌కు "ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్" ఆధ్వర్యంలో ధాత,వాకర్స్ సభ్యుడు కొత్తపల్లి మునిరత్నం సహకారంతో సుమారు 200 మందికి మజ్జిగ ప్యాకెట్ లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి ఆయన చేతిలో మీదుగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ..మండు వేసవిలో ఉపశమనంలో భాగంగా వాకర్స్ కు స్వచ్ఛమైన మజ్జిగను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక తిరుపతిలోని అన్ని వాకర్స్ పార్కులలో వాకర్స్ కు మజ్జిగ పంపిణి చేసేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తరువాత ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపినాథ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా మజ్జిగ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఒక నెలరోజులు ప్రతిరోజు మజ్జిగ అందించడానికి ధాతలు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్,ప్రకాశం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, ప్రతినిధులు కొత్తపల్లి మునిరత్నం, కొత్తపల్లి శంకరయ్య, సోనీ వెంకటేష్, మునిబాబు, కేశవులు, దేవా, నాయుడు, వెంకట్రామశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# పేదల ఇళ్లపై భూ రాబందులు



(మొదటిపేజీ తరువాయి)

చెందినవి అయినా దేవస్థానం సైతం వీరి దీన స్థితి చలించి వారికి కాలనీ నిర్మాణానికి అంగీకరించింది. అప్పటి ప్రభుత్వాలు వారికి దశల వారిగా ఇళ్లను కేటాయించి నిర్మించి ఇచ్చాయి. పూట గడవటం కష్టంగా ఉన్నా, కూలీనాలి చేసుకుని శాశ్వత నివాసాల్లో వారు నెట్టుకొని వచ్చేవారు. శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ పరిధిలో కాలనీ ఉండటంతో మున్సిపాలిటీ సైతం వారికి కనీస సౌకర్యాలు కల్పించింది. తాగేందుకు నీటి సౌకర్యంతో పాటు వీధిలైట్లు, కాలువలు సౌకర్యం కూడా ఉండటంతో గిరిజనులకు చాలా వరకు కష్టాలు తప్పాయి. దేవస్థానం పరిధి రోజు రోజుకు విస్తరించడంతో పాటు ఇక్కడ శ్రీకాళహస్తీశ్వరాలయం లోబావిని ఎంతో సుందరంగా తీర్చిదిద్దింది. అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు కాలనీకి సమీపంలో గంగాసదన్, కైలాససదన్ మరికొన్ని అతిథిగృహాలను నిర్మించింది. వీటికి సిమెంటు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేసి అత్యంత సుందరంగా తయారు చేసింది. దీంతో భక్తుల తాకిడి అధికమైంది. ఆలయానికి వచ్చే భక్తులందరూ దాదాపు ఇక్కడ అతిథి గృహాల్లో బస చేస్తున్నారు. చక్కగా రోడ్లు అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఇక్కడ భూములకు, స్థలాలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. సమీపంలో ప్రైవేటు లాడ్జీలు, అపార్టుమెంట్లు వెలిశాయి. దీంతో అక్రమార్కులకు గిరిజనులు ఇళ్లపై కన్నుపడింది. వారి ఇళ్లను ఏదో విధంగా కొట్టేయాలనే పక్కా ప్లాన్‌తో గతంలో ప్రభుత్వంలో కొందరు నాయకులు గిరిజనులు ఆర్థిక అవసరాలను గుర్తించారు. క్రమంగా వారికి డబ్బులు అవసరాన్ని తీర్చుతున్నట్లు నటించి రుణాలు ఇవ్వడం ప్రారంభించారు. తీసుకున్న తర్వాత అధిక వడ్డీలను నెత్తిన రుద్దీ రుణాలు చెల్లిస్తారా చస్తారా అంటూ కూర్చోవడంతో చాలా మంది గిరిజనులు చెల్లింపులు చేయలేకపోయారు. దీంతో ముందు అనుకున్న ప్రకారం ఇళ్లను తాము స్వాధీనం చేసుకుంటా మని చెప్పి వారి వద్ద కాగితాల్లో సంతకాలు తీసుకుని ఇళ్లను స్వాధీనం చేసుకున్నారు. మరికొందరు గిరిజనులను భయపెట్టి మరీ ఇళ్లను స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. వీరి దెబ్బకు ఎంతో మంది గిరిజనులు ఇళ్లను అప్పగించి బయటకు వెళ్లిపోయారు. గత వైకాపా ప్రభుత్వంలో కొందరు నాయకులు ఇందులో కీలకంగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి. పట్టణంలో ఓ ప్రముఖ బ్యాంకులో పనిచేస్తున్న ఓ అధికారి తనయుడు ఇదే పనిగా ఇక్కడ స్థలాలను స్వాధీనం చేసుకున్నారని చెబుతున్నారు. ఇతను గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారని చెబుతుంటారు. ఈయనకు అధికారులు సైతం చక్కగా సహకరించారనే విమర్శలున్నాయి. సదరు వ్యక్తి ఏకంగా రోడ్డు మీదకు వచ్చి నిర్మాణం చేపట్టడమే కాకుండా బయట ఎవరికి కనిపించకుండా రేకులను ఏర్పాటు చేసుకుని కొండలో రాళ్లను పగలకొట్టి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తుండటం గమనార్హం. ఇదే విధంగా గత ప్రభుత్వంలో కొందరు గిరిజనుల ఇళ్లను స్వాధీనం చేసుకుని దర్జాగా పెద్ద పెద్ద భవంతులను సైతం నిర్మించి ఇతరులకు అద్దెలకు ఇవ్వడం సొంతంగా నివాసం ఉండటం లాంటివి చేస్తున్నారు. మరికొన్ని ఇళ్లు సైతం నేడో రేపో అక్రమార్కుల పరం కానున్నాయి. ఈ కాలనీ ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఇక గిరిజనులే కనిపించకుండా పోయే పరిస్థితి ఉంది. దీనిపై రెవర్యూ అధికారులు కానీ దేవస్థానం అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదనే విమర్శలున్నాయి. మరో రాజీవ్ నగర్‌లా మారిన కాలనీ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం గిరిజనుల కోసం కేటాయించిన స్థలాలను ఎవరూ విక్రయించేందుకు వీలు లేదు. పైగా ప్రభుత్వం గృహ నిర్మాణశాఖ ద్వారా ఇళ్లను కట్టి ఇవ్వడంతో వీటి క్రయ విక్రయాలకు ఎలాంటి అవకాశం లేదు. ఎన్ని కాగితాలు రాసుకున్నా రికార్డుల్లో మాత్రం గిరిజనుల పేరు ఎప్పటికీ ఉండటం గమనార్హం. ఈ మాత్రం అవగాహన వారికి లేకపోవడం అక్రమార్కులకు ఇదే అవకాశం మారింది. రాజీవ్‌నగర్‌లో ఏ విధంగా ప్రభుత్వం కేటాయించిన ఇళు బయట వ్యక్తుల చేతులు మారాయో అచ్చం ఇక్కడ కూడా పదుల సంఖ్యలో ఇళ్లు పరుల చేతులు మారిపోయాయి. పేరు మాత్రం ఒకరిది నివాసం ఉన్న వారు ఒకరు ఇలా తయారైంది ఇక్కడ పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజీవనగర్‌లో అక్రమాలపై ఉక్కుపాదం మోపింది. గత ప్రభుత్వంలో కొందరు నాయకులు ఇక్కడ ఇళ్లపై పడి బరితెగించి దర్జాగా అక్రమాలకు పాల్పడ్డారు. అక్రమలపై ఉక్కుపాదం మోపుతానంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బొజ్జల సుధీర్‌రెడ్డి రెవెన్యూ అధికారులతో విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ప్రస్తుతం గిరిజన కాలనీలో ఇళ్లపై కూడా విచారణ చేపడితే సగం మంది అనర్హులే గిరిజనుల ఇళ్లను స్వాధీనం చేసుకున్న వారిలో ఉంటారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి వెంటనే ఈ విషయంలో చర్యలు తీసుకుని విచారణ చేపట్టి చర్యలు తీసుకుని గిరిజనులు కేటాయించిన ఇళ్లను స్వాధీనం చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తిరిగి గిరిజనులకే ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మేమంతా ఇంతే.. మేము మారం..

(మొదటిపేజీ తరువాయి)

మార్చడానికి ప్రయత్నించిన ఆ అధికారి పైనే నకిలీ మీడియాల ద్వారా ఇబ్బందికర పోస్టులను పెట్టిస్తున్నారు. వారిని మార్చేందుకు ఎవరు ప్రయత్నించిన వారు ఇలానే ప్రవర్తిస్తుండడంతో వారి దందా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏ విధంగా కొనసాగుతుందో అర్థమవుతుంది. వీరీ తీరు ఎలా ఉందంటే మేమంతా ఇంతే... మేము ఎట్టి పరిస్థితుల్లో మారము.. జిల్లాస్థాయిలో ఎవరు మమ్మల్ని అడ్డుకోలేరన్న ధీమాతో వైద్య ఆరోగ్యశాఖను భ్రష్టు పట్టిస్తున్నారు. ఈ కార్యాలయంలో గ్రూపు రాజకీయాలు రోజు రోజుకి పెట్రేగిపోతుండడంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయాలంటేనే ప్రస్తుతం ఉన్న సిబ్బంది కూడా భయపడి తమను బదిలీ దయచేసి బదిలీ చేయండి అని రాష్ట్రస్థాయి అధికారులను ప్రాధేయ పడుతున్నట్లు కూడా తెలుస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గ్రూపు రాజకీయాలకు రాజ్యం పోస్తున్న ఆ ముగ్గురు గ్రూపు లీడర్‌లలో ఓ మహిళ మైనారిటీ లీడర్ తీరు మరోలా ఉంది. ఈమె ఇదే కార్యాలయంలో ఆమె వద్ద వచ్చే ఒక్కొక్క ఫైలుకు ఒక్కొక్క రేటును ఫిక్స్ చేసి ఆమె అడిగింది ఇస్తేనే ఆ ఫైల్ను తన టేబుల్ నుండి ఉన్నతాధికారి టేబుల్‌కు పంపించే విధంగా తయారయ్యింది. తనకు అడిగింది ఇవ్వకుంటే అవసరమైతే ఆ ఫైల్ ని మాయం చేసే సత్తా గలిగిన ఈ మహిళ గ్రూపు లీడర్ ఈ కార్యాలయంలో ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. పై అధికారులు చెప్పిన తానేమి ఖాతారు చేయనని నాకు కూటమి నాయకుల అండ పుష్కలంగా ఉందని నన్ను కదిలిస్తే వారి కూసాలనే కదిలిస్తానని పరోక్షంగా కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి సంకేతాలను అందిస్తోంది. దీంతో అక్కడ సిబ్బంది ఆమె జోలికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖల పరిధిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయడం కోసం నోటిఫికేషన్లను విడుదల చేయడంతో ఆ పోస్టులకు జిల్లా వ్యాప్తంగా నర్సింగ్ కోర్సులను పూర్తి చేసిన వారు ఇతర వైద్య విభాగాలలో పనిచేస్తున్న అభ్యర్థులు పదివేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా సీనియార్టీ ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి అదనపు మార్కుల కోసం ఇతర వికలాంగ, కరోనా సమయంలో ప్రభుత్వ వైద్యశాలతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆర్యక కేంద్రాల్లో విధులు నిర్వహించిన వారు రోస్టర్ పాయింట్ల కోసం తమ సర్వీస్ సర్టిఫికెట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నుండి పొందడం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఈ విభాగాన్ని చూసే ఆ మహిళ లీడర్ దరఖాస్తు చేసుకున్న వారికి సర్వీస్ సర్టిఫికెట్ను ఇచ్చేందుకు ఒక్కొక్క సర్టిఫికెట్ కు మూడు వేల రూపాయల నుండి 5వేల రూపాయల వరకు ధరను ఫిక్స్ చేసి ఆమె ఫిక్స్ చేసిన నగదును ఇచ్చిన వారికి ఎలాంటి షరతులు లేకుండా అసలు దరఖాస్తు చేసుకున్న వారు కరోనా సమయంలో వారు దరఖాస్తు ప్రకారం నిర్ణయించిన తేదీలలో పనులు చేసారో లేదో అని కూడా పరిశీలించకుండా సర్టిఫికెట్లను ఉన్నతాధికారిని మభ్యపెట్టి సర్వీస్ అందించినట్లు తెలియ వచ్చింది. ఆమె బహిరంగంగానే ప్రతి దరఖాస్తుదారుల వద్ద తీసుకున్న నగదును తన కుర్చీ పక్కనే గల బీరువాలో దర్జాగా పెట్టి సాయంత్రం తీసుకొని వెళ్లిందంటే ఈమె హవా ఈ కార్యాలయంలో ఏ విధంగా జరుగుతుందో దీనిని బట్టి తెలియక మానదు. ఈమె ద్వారా జిల్లా వ్యాప్తంగా సుమారు 300 నుండి 500 మందికి కరోనా సమయంలో విధులు నిర్వహించినట్లు సర్వీస్ సర్టిఫికెట్లను అందించినట్లు తద్వారా లక్షల రూపాయలను తన పర్సులో వేసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మహిళ మైనార్టీ గ్రూపు లీడర్ కు ఇదే శాఖలో మరో ప్రధాన విభాగంలో పనిచేస్తున్న కత్తి లాంటి అవినీతి సిబ్బందిగా పేరుగాంచిన సూపరింటెండెంట్ స్థాయి ఉద్యోగి అండదండలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందిస్తుండడంతో ఈ మహిళా గ్రూపు లీడర్ కు ప్రస్తుతం నిర్వర్తిస్తున్న బాధ్యతలతో పాటు అదనంగా మరో రెండు బాధ్యతలను కూడా అప్పగించేందుకు ఆ కత్తిలాంటి అవినీతి సిబ్బందిగా పేరుగాంచిన సూపర్డెంట్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది ఈ మహిళ గ్రూపు లీడర్ అక్రమాలు ఆమెకు సహకరిస్తున్న కత్తిలాంటి అవినీతి సిబ్బందిగా పేరుగాంచిన ఆ సూపర్నెంట్ స్థాయి సిబ్బంది గురించి నేటి దినపత్రిక సూర్య మరో సంచికలో పాఠకుల ముందు తీసుకరానున్నది.

# గరుడ వాహనంపై లోకాభి రాముడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి కోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సోమవారం రాత్రి స్వామివారు గరుడ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 7 గంటలకు సేవ ప్రారంబమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవ ముఖ్యమైనది. గరుత్మంతుడే మహావిష్ణువుకు నిత్యవాహనం. దాసుడుగా, సఖుడుగా, విసనకఱ్ఱగా, చాందినిగా, ఆసనంగా, ఆవాసంగా, వాహనంగా ధ్వజంగా అనేక విధాల సేవలందిస్తున్న నిత్యసూరులలో అగ్రగణ్యుడైన వైనతేయుడు కోదండరామస్వామిని వహించి కదిలే తీరు సందర్శనీయమైనది. 108 దివ్య దేశాలలోనూ గరుడ సేవ విశిష్టమైనది. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈఓ రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116